

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 299 గురువారం 01- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 4 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




















# ఇఫ్లూలో మతకల్లోలం



డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఇఫ్లూ యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ సమావేశం నిర్వహించడం పట్ల ఒక్కసారిగా భగ్గుమన్న విద్యార్థుల మనోభావాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్ ప్రాంతంలోని ఇఫ్లూ యూనివర్సిటీలో చదువుకోవడం కోసం ప్రత్యేక ఆకర్షితులై సీట్లు పొందుకొని చదువుకుంటుండగా యూనివర్సిటీలో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న జీతాలను తీసుకుంటూ రిజిస్ట్రేషన్ లేనటువంటి ఆర్ఎస్ఎస్ మత ప్రచారాన్ని విద్యార్థులపై రుద్దుతూ రహస్యంగా సమావేశం నిర్వహించడమే కాకుండా అనుమతులు లేకుండా మీటింగ్ నిర్వహించిన ప్రొఫెసర్ సత్యల్బం సింగ్ రాజ్పుత్ పై విశ్వవిద్యాలయ నియమాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రహస్య సమావేశం నిర్వహిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో సమావేశమై మత ప్రచారానికి విరుద్ధంగా ఆర్ఎస్ఎస్ ప్రచారానికి విరుద్ధంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్టూడెంట్ యూనిటీ కలకాలం నిలవాలని(స్టూడెంట్ యూనిటీ లాంగ్ లీవ్,....లాంగ్ లీవ్ లాంగ్ లీవ్ )అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి సమావేశ నిర్వహిస్తున్న ప్రాంతం వైపు వెళుతుండగా వందలాదిమందిగా విద్యార్థులు కదిలి రావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన అధికారులు పోలీస్ బలగాలను మోహరింప చేసుకుని విద్యార్థులను అరెస్టు చేయడమే కాకుండా ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న అనధికార సమావేశానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం తమ అధికార విలువను విద్యార్థి మేధావులకు చాటి చెప్పారని హెచ్చరిం చారు.దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ను బ్యాన్ చేయాలని మొండి పట్టుబడుతున్న రాహుల్ గాంధీ నిర్ణయాలకు తూట్లు పొడుస్తున్న తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆర్ఎస్ఎస్ సమావేశాలకు సహకరిస్తూ ఆర్ఎస్ఎస్ భావాల ముసుగులో యువతను పాడు చేస్తున్నారని మండి పడ్డారు.కొన్ని ప్రాంతాల్లో నైతే సమావేశాల పేరుమీద విద్యా ర్థినీలను లొంగదీసుకుంటున్నారని హెచ్చరించారు.అదే సంద ర్భంలో సింగం శ్రీధర్ అనే ఆర్ఎస్ఎస్ ప్రతినిధి సమావే శానికి హాజరై మాట్లాడడం వెనకాల అధికార సహకారాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా విశ్వవిద్యాలయంలోపలికి చొరబడి అధికారికంగా సమావేశంలో పాల్గొనడంపై కఠినమైన చర్యలు తీసుకో వాలన్నారు.ఇట్టి రహస్య ఆర్ఎస్ఎస్ సమావేశం విశ్వవిద్యాలయ పరువు ప్రతిష్టలను బజారున కిడ్చిందన్నారు. హెచ్ సీయూ విద్యార్థి వినీత్ వడ్డేపల్లి ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమావేశంపై పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు సాంకే తిక పరిజ్ఞానాన్ని పరిశోధన పరిజ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ పోటీ పరిజ్ఞానాన్ని అందించాల్సిన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఇలాంటి దిక్కుమాలిన సమావేశాలు నిర్వహించి ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని మతపరమైన భావజాలాన్ని రాక్షస త్వంతో కూడిన భావజాలాన్ని విద్యార్థులపై రుద్దడం విశ్వవి ద్యాలయాన్ని పాడు చేయడంతోపాటు ఎంతటి దుర్మార్గమో విశ్వవిద్యాలయ వీసి రిజిస్ట్రార్, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు తెలంగాణ మేధావులకు లక్షలాదిమంది విద్యార్థులకు బహిరంగంగా సమాధానం చెప్పాలని నిలదీశారు.

**విద్యార్థుల ఆందోళన.**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రహస్యంగా నిర్వహించబడుతున్న సమావేశాన్ని విశ్వవిద్యాలయ ద్రోహంగా భావించిన విద్యార్థులు అందరూ పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ నిరసనలు తెలుపుతూ ఇలాంటి సమావేశాలు విశ్వ విద్యాలయంలో నిర్వహించకూడదని విద్యార్థుల మనోభావాల ను దెబ్బతీయకూడదని విద్యార్థుల ఐక్యత విద్యార్థుల హక్కులు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకాలు సృష్టించకూడదని విద్యార్థి మేధావులు హెచ్చరించిన విధానాలను ప్రభుత్వం గుర్తించకపోవడం సిగ్గుకరమన్నారు.ఒకవైపు దేశంలో జాతీయ ఎన్నికల కమిషన్ ఆగడాలపై లక్షలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి మేధావులు కేంద్ర ఎన్నికల కమిషన్ దుర్మార్గాలను ఖండిస్తూ ఉంటే ఉద్యమాలకు ధర్నాలకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అనూహ్యమైన పద్ధతిలో ఆర్ఎ స్ఎస్ సమావేశాలు నిర్వహించుటకు హోమ్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రహస్యంగా ఆర్ఎస్ఎస్ సమా వేశం నిర్వహించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.విద్యాశాఖ మంత్రిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన విద్యా శాఖ మంత్రి,వాళ్లకు రక్షణగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా హోం శాఖ మంత్రి హోదాలో పోలీస్ సహకారాన్ని అందించడం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీశాయని వాస్తవ అవాస్తవాలను పరిశీలించాల్సి వస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఎవరికీ అంత చిక్కడం లేదని అదే సం దర్భంలో ప్రపంచ దేశాలన్నీ హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ పై ఎంతో ఆసక్తిగా చూస్తున్న సందర్భంలో ఇలాంటి దిక్కుమాలిన సమావేశాలు నిర్వహించడం వాటికి ప్రభుత్వాలు సహకరించడం వాటిని అడ్డుపడుతున్న విద్యార్థులను అక్ర మంగా అరెస్టు చేయడం గమనించవలసి వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి నిజాయితీని కనబరు స్తుందో ఒక్కసారిగా అర్థం చేసుకోవాలన్నారు.హైదరాబాద్ ప్రాంతంలోని లక్షలాది మంది విద్యార్థులు ఇలాంటి రహస్య సమావేశాలపై నిఘా పెట్టాలని ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు తగిన బుద్ధి చెప్పడం కోసం విద్యార్థి ఐక్యతను కనపర్చాలని కోరారు.కల్పిత కథానాయకుడు అనే పుస్తకంతో మొదలైన పంచాయితీ ఆర్ఎస్ఎస్ సమావేశాల వరకు వెళుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను ఎటువైపు లాక్కెళుతుందో ఎవరికి అర్థం కావడం లేదు అన్నారు. మేధావులకు నిలయమైన విశ్వవిద్యాలయాలలో ఇలాంటి మతపరమైన కులపరమైన కుట్రపరమైన సమావేశాలు నిర్వహించబడడం ఎంతో దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమావేశ నిర్వహణకు సహకరించిన అధికారుల పట్ల సమావేశంలో నేరుగా పాల్గొని ఉద్యోగ ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తించిన ఆచార్యున్ని పట్ల అనుమతులు లేకుండా



## కేయూలో ఆర్చరీ జట్ల ఎంపికలు

**కేయూ క్యాంపస్, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఆర్చరీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన పురుష, మహిళా క్రీ డాకారులు ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్నారు. సుమారు 25 మంది క్రీడాకారులు హాజరయ్యారు.ఎంపికైన కేయూ ఆర్చరీ జట్లు ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్లో అస్సాం రాష్ట్రంలోని తేజస్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీల్లో పాల్గొంటాయని కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి తెలిపారు.ఎంపికలను కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పాల్గొని క్రీడాకారులను అభినందించారు.ఎంపికైన క్రీడాకారులకు కేయూ గ్రౌండ్స్లో 15 రోజుల పాటు కోచింగ్ క్యాంప్ నిర్వహించి ఆల్ ఇండియా పోటీలకు సిద్ధం చేస్తామని ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ ఇన్చార్జి డాక్టర్ ఎస్. కుమార్ తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ పీడీ ఆంజనేయులు, పీడీ సుమన్, న్యూ సైన్స్ కళాశాల పీడీ, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ పరిరక్షణకు 48 గంటల నిరసన దీక్ష



**హన్మకొండ, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పరిరక్షణతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో 48 గంటల నిరసన దీక్ష చేపట్టారు. సేవ్ కాకతీయ యూనివర్సిటీ పేరుతో యూనివర్సిటీ ఎస్ఎల్డీసీఈ వద్ద నిర్వహించిన ఈ నిరసన దీక్షలో ఫీజులు, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులు, అధ్యాపకుల ఖాళీలు, కోర్ ఇంజినీరింగ్, పీజీ కోర్సులు, యూనివర్సిటీ భూములు, హాస్టళ్లు, మెస్, మౌలిక వసతులు తదితర అంశాలపై ఏబీవీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలో భవనాలు, మౌలిక వసతులు, అధ్యాపకుల జీతాలు తదితరాలకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నప్పటికీ విద్యార్థులపై ఫీజుల భారం ఎందుకు కొనసాగుతోందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అనుగుణంగా కాకుండా విద్యార్థుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై యూనివర్సిటీ యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం సుమారు రూ.35 వేల రీయింబర్స్‌మెంట్ ఇస్తే అదే స్థాయిలో ఫీజు వసూలు చేస్తున్నారని, సైన్స్, పీజీ, సోషల్ సైన్సెస్ విద్యార్థుల నుంచి కూడా అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ యూనివర్సిటీనా, లేక ప్రైవేట్ యూనివర్సిటీనా అనే విషయంపై వైస్‌చాన్స్‌లర్, రిజిస్ట్రార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని, విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పుడు వారికి అవసరమైన రెగ్యులర్ అధ్యాపకులు, మౌలిక వసతులు కూడా కల్పించాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీకి మంజూరైన సుమారు 409 అధ్యాపక పోస్టుల్లో ప్రస్తుతం 70 మందికి పైగా మాత్రమే రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉన్నారని, ఖాళీగా ఉన్న అన్ని అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నియామకాలు జరగకపోవడంతో యూనివర్సిటీల్లో బోధన, పరిశోధన వ్యవస్థలు దెబ్బతిన్నాయని, విశ్వవిద్యాలయాలు కేవ లం యూజీ, పీజీ కోర్సులు నిర్వహించే సంస్థలు కాకుండా పరి శోధనలకు కేంద్రాలుగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం స్పష్టమైన గణాంకాలు విడుదల చేసి చెల్లింపులకు కాలపట్టిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజుల కారణంగా విద్యార్థుల ప్రవేశాలు తగ్గి సివిల్, మెకానికల్, ఈసీఈ వంటి కోర్ ఇంజినీరింగ్ కోర్సులతో పాటు కొన్ని పీజీ కోర్సులు మూతపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఫీజు విధానాన్ని రూపొందించాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన భూములను కబ్జాల నుంచి పరిరక్షించాలని, సీఆర్‌పీఎఫ్ అవసరాల కోసం కేటాయించిన యూనివర్సిటీ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భూములకు ప్రహరీ నిర్మాణం కోసం కేటాయించిన నిధులతో పనులు ఎందుకు పూర్తి కాలేదో యాజమాన్యం వివరణ ఇవ్వాలని కోరారు. విద్యార్థుల హాస్టళ్లలో, ముఖ్యంగా మహిళా హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన భోజనం, తాగునీరు, పారిశుధ్యం, భద్రత, వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మెస్‌కు సంబంధించిన ఆర్థిక అవకతవకలపై గతంలో ఏర్పాటు చేసిన కమిటీల నివేదికల ఆధారంగా బాధ్యులపై చర్యలు, రికవరీ ఎందుకు చేపట్టలేదో యూనివర్సిటీ యాజమాన్యం స్పష్టం చేయాలని కోరారు. తమ డిమాండ్లపై యూనివర్సిటీ యాజమాన్యం 48 గంటల్లో స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దీపిక, స్టేట్ యూనివర్సిటీస్ ప్రముఖ్ అంబాల కిరణ్, యూనివర్సిటీ ఇన్‌చార్జి డా. నిమ్మల రాజేష్, సాయి కుమార్, వీక్షిత, అఖిల్, వినోద్, రమేష్, పవన్ కళ్యాణ్, సారిక తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశ్రీ గోడు ప్రభుత్వానికి పట్టదా?

**- అత్తపై చర్యలు తీసుకోవాలి.. జయశ్రీ, ఆమె కుమార్తెకు వెంటనే విముక్తి కల్పించాలి**

**- సీపీ, కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించాలి: ప్రజా సంఘాల నేతలు**

**హన్మకొండ, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ నగరంలోని 52వ డివిజన్‌కు చెందిన గూడూరు జయశ్రీను ఆమె అత్త మీరాబాయి అక్రమంగా ఇంట్లో బంధించారని ఆరోపిస్తూ, పది రోజులు గడుస్తు న్నా అధికారులు స్పందించకపోవడంపై ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ (ఏఐఎ ఫ్‌డీఎస్) రాష్ట్ర మహిళా కన్వీనర్ మాస్ సావిత్రి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్య దర్శి సింగారపు అరుణ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ.. జయశ్రీను ఆమె అత్త మీరాబాయి ఇంట్లో బంధించి పది రోజులు గడుస్తున్నా ఎందుకు విముక్తి కల్పించడం లేదని ప్రశ్నించారు. జయశ్రీతో పాటు ఆమె కుమార్తె తేజస్వినికి కూడా వెంటనే విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జయశ్రీని బంధించినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్, సంబంధిత ఎమ్మెల్యేలు వెంటనే దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తాటికొండ సద్గుణ, మాజీ ఎంపీటీసీ దురిశెట్టి వెంకటలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు మోటపోతుల అభిజిత్, ఇనుముల ఎలిషా, గూడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సమరంగా
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
గురువారం 01- 09- 2026
www.jaibheemtv.com



# ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

**- ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. హంస రెడ్డి**

**హన్మకొండ, సెప్టెంబర్ 30 (జై భీమ్ న్యూస్)**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. హంస రెడ్డి డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్. హంస రెడ్డి మాటాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, అవినీతి ఆరోపణలతో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విశ్వసించి ప్రజలు అధికారాన్ని అప్పగించినప్పటికీ, వాటి అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఆహారం, నీరు, గూడు వంటి మౌలిక అవసరాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన వర్గాలకు నెలకు రూ.4 వేల పింఛన్ అందించాలన్నారు. మహిళలకు నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, 60 గజాల ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి మండల కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రైవేట్ విద్య, వైద్య రంగాల్లో జరుగుతున్న దోపిడీని నియంత్రించాలని, ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, ఉద్యోగం లేదా ఉపాధి లభించే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాలోతు రాజేష్ నాయక్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, నూతన కంటి బాబు, శిరీష, అరుణ లక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల భారీ సేకరణ

**- రూ.1.23 కోట్ల విలువైన 618 సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత**

**- ఇప్పటివరకు 5,221 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కాకినాడ జిల్లా పోలీసులు**

**కాకినాడ, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశ్లేషణ పద్ధతులను వినియోగిస్తూ కాకినాడ జిల్లా పోలీసులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను భారీగా రికవరీ చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల ఆధారంగా సేకరించిన రూ.1 కోటి 23 లక్షల 60 వేల విలువైన 618 సెల్‌ఫోన్లను బుధవారం బాధితులకు తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల నుంచి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదులను సాంకేతికంగా విశ్లేషించి ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 13 విడతల్లో మొత్తం రూ.8 కోట్ల 92 లక్షల 27 వేల విలువైన 5,221 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు సేకరించి బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. మొబైల్ ఫోన్ దొంగతనం జరిగినా, పోగొట్టుకున్నా వెంటనే సంబంధిత సిమ్ కార్డును బ్లాక్ చేయించుకోవడంతో పాటు, ఫోన్‌కు సంబబంధించిన బ్యాంకింగ్ ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే సమయంలో అపరిచిత వ్యక్తుల నుంచి కొనుగోలు చేయవద్దని, ఫోన్‌కు సంబంధించిన వివరాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా ఐటీ కోర్ పోలీసులను ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి రావు, ఐటీ కోర్ సిబ్బంది, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో వ్యక్తి ఉరివేసుకొని మృతి

**హన్మకొండ, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వడ్డేపల్లిలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన ఘటన సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన నేరటి యాదగిరి (40) గత నాలుగేళ్లుగా కుటుంబంతో కలిసి వడ్డేపల్లిలో రోకల సతీష్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యాదగిరికి భార్య రజిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సెప్టెంబర్ 29 రాత్రి యాదగిరి మద్యం సేవించి భార్య రజితతో గొడవపడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో రజిత పక్కింటికి వెళ్లి నిద్రించింది. అదే రాత్రి సుమారు 11 గంటల సమయంలో యాదగిరి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. మరుసటి రోజు ఉదయం సుమారు 8 గంటలకు కూలి పనికి వెళ్లేందుకు ఇంటికి వచ్చిన రజితకు తలుపు తాళం వేసి ఉండటంతో తాళం పగలగొట్టి లోపలికి వెళ్లింది. అక్కడ యాదగిరి ఉరివేసుకుని మృతి చెంది ఉండటాన్ని గుర్తించింది. వెంటనే ఈ విషయాన్ని తన అత్త నేరటి కోమలకు ఫోన్ ద్వారా తెలియజేసింది. తన కుమారుడి మృతిపై ఎవరి మీదా ఎలాంటి అనుమానం లేదని కోమల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో సెయింట్
# పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి సత్తా

**-ఒక స్వర్ణ పతకం, ఒక రజత పతకం సాధించిన గజ్జల లక్ష్మీసిద్ధార్థ**

**ముంబై, సెప్టెంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ప్రియదర్శిని క్రీడా సముదాయం, ములుండ్ వెస్ట్‌లో సెప్టెంబర్ 27న 37వ ఆల్ ఇండియా – అంతర్జాతీయ ప్రపంచ క్రీడా సమాఖ్య కరాటే సంస్థ (డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ) కరాటే ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో భారత్‌తో పాటు కెన్యా, శ్రీలంక, నేపాల్ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి గజ్జల లక్ష్మీసిద్ధార్థ అండర్--12 విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. కటా విభాగంలో స్వర్ణ పతకం, పోరాట విభాగం (కుమిటే)లో రజత పతకం సాధించి సత్తా చాటాడు. లక్ష్మీసిద్ధార్థకు డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ తెలంగాణ అధ్యక్షుడు వురుగొండ చంద్రశేఖర్ (7వ డాన్), తెలంగాణ కార్యదర్శి సోమ శ్రీధర్ (6వ డాన్), గార సునీల్ (5వ డాన్) మార్గదర్శకత్వం అందించారు. అలాగే కరాటే మాస్టర్ మోహన్ కృష్ణ (బ్లాక్ బెల్ట్, 2వ డాన్) ప్రత్యేక శిక్షణ అందించారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ, రజత పతకాలు సాధించిన గజ్జల లక్ష్మీసిద్ధార్థను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందించారు. చిన్న వయస్సులోనే అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారుడి క్రమశిక్షణ, నిరంతర సాధన, కృషి, పట్టుదలతో పాటు కోచ్‌ల శిక్షణ, మార్గదర్శకత్వం ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





## పదవీ విరమణ చేసిన నలుగురు ఎస్ఐలకు ఘన వీడ్కోలు

**వరంగల్, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వ హిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన నలు గురు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరిం చి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు, బహుమతులు అం దజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎం. లక్ష్మీనారాయణ, పి. కొమురయ్య, సి.హెచ్. పర్శు రాములు, బి. రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఒత్తిడితో కూడిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ప్రభు త్వ ఉద్యోగంలో పదవీ విరమణ సహజమైన ప్రక్రి య అని, పోలీస్ శాఖకు అధికారులు అందించిన సేవలు ఎల్లప్పుడూ గౌరవనీయమైనవని పేర్కొన్నా రు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యు లతో ఆనందంగా సమయం గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప దవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటు ంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతో షాలతో ఉండాలని, వారి పిల్లల భవిష్యత్తు ఉజ్వ లంగా ఉండాలని కమిషనర్ ఆకాంక్షించారు. కార్య క్రమంలో అడిషనల్ డీసీపీ (పరిపాలన) ఆర్. ప్ర భాకర్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్) సురేష్, ఆర్ఐ సతీష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కర్ణాకర్, పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐనవోలు గ్రామానికి గర్వకారణం
# పల్లకొండ సుష్మాక్షితకు అభినందనలు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్ కుమార్తె పల్లకొండ సుష్మాక్షిత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 75వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీలో 3వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఐనవోలు గ్రామ ప్రజల తరఫున పల్లకొండ సుష్మాక్షితకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో విద్యా రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉన్నత స్థాయికి ఎదగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఐలోని మల్లన్న స్వామి ఆశీస్సులతో ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాము.

# కాంగ్రెస్‌పై బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆగ్రహం

**- రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం సామాజిక న్యాయమా?**

**వరంగల్, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతూ, తమ నినాదమే సామాజిక న్యాయమని కేవలం మాటల్లో చెప్పడం బాధాకరమని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం, కాకతీయ యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ తాళ్లపల్లి నరేష్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ అభ్యర్థిత్వాల్లో బీసీ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేక పోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. సామాజిక న్యాయాన్ని పాటించకపోయినా వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ, వారిని తెరపైకి తీసుకురావడం దురదృష్టక రమని పేర్కొన్నారు. పెద్దల సభకు వెళ్లే అవకాశం కాంగ్రెస్ పార్టీలో బీసీలకు లేదా? అర్హత లేదా? అనే ప్రశ్నను బీసీ సమాజం తనను తాను ప్రశ్నించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా బీసీ సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ, బీసీలకు మద్దతు ఇస్తామని సభల్లో మాట్లాడి చప్పట్లు కొట్టించుకున్న రాజకీయ పార్టీలు, ఎన్నికల సమయంలో మాత్రం బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని నరేష్ గౌడ్ ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైద రాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర ప్రధాన జిల్లాలు ఉండటంతో దాదాపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎన్నికల ప్రభావం ఉంటుందని తెలిపారు. ఇలాంటి కీలకమైన ఎన్నికల్లో రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఒకే సామాజిక వర్గానికి చెందిన రెడ్డి అభ్యర్థులకు కేటాయించడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన అన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కనీసం అభ్యర్థుల పేర్లను పరిశీలించినా ఒకే సామాజిక వర్గానికి రెండు స్థానాలు కేటాయించడం ఎందుకు తప్పుగా అనిపించలేదని ప్రశ్నించారు. బీసీలకు ప్రాతినిధ్యం కల్పిం చాల్సిన అవసరం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. ఉన్నత విద్యావంతులైన పట్టభద్రులు కూడా ఈ అంశాలను ఆలోచించి, రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపికలో సామాజిక ప్రాతినిధ్యాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక సామాజిక వర్గం తమ



అధికారాన్ని ఉపయో గించుకుని పార్టీపై ఆధిపత్యం చెలాయిస్తోందనే విమర్శలు వస్తున్నాయని, ప్రస్తుత అభ్యర్థుల ఎంపిక ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చేలా ఉందని నరేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇకనైనా బీసీ సమాజం మేల్కొని, సామాజిక స్పృహ కలిగి బీసీల హక్కుల కోసం పోరాడే అర్హులైన వ్యక్తిని గుర్తించాలని సూచించారు. అవసరమైతే పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థిని స్వతంత్రంగా బరిలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రధా న రాజకీయ పార్టీలకు బీసీల రాజకీయ శక్తిని చాటాలని తెల ంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం తరఫున పిలుపునిచ్చారు. ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో కనీసం ఒక్కరికైనా బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ కార్యకర్తలు, బీసీ వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయని డాక్టర్ తాళ్లపల్లి నరేష్ గౌడ్ హెచ్చరించారు. పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థిని నిలబెట్టి కచ్చితంగా గెలిపిం చేందుకు కృషి చేస్తా మని స్పష్టం చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడ కుండా, రాజకీయ అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. ఆచరణలో చూపించాలి. బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే బీసీ సమాజం తన రాజ కీయ శక్తిని చూ పిస్తుంది. పాలక పక్షమా.. తస్మాత్ జాగ్రత్త అ ని డాక్టర్ తాళ్ల పల్లి నరేష్ గౌడ్ హెచ్చరించారు.

# కిట్స్ వరంగల్‌లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

**- 466 యూనిట్ల రక్తాన్ని దానం చేసిన విద్యార్థులు, సిబ్బంది**

**- సామాజిక బాధ్యతను చాటుకున్న కిట్స్ వరంగల్ విద్యార్థులు**

**వరంగల్, 30 సెప్టెంబర్(జై భీమ్ న్యూస్)**

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్)లోని ఎన్ఎస్‌ఎస్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యంలో హనుమకొండ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, లయన్స్ క్లబ్ వరంగల్ సహకారంతో కిట్స్ వరంగల్ ఆడిటోరియంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కిట్స్ వరంగల్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని 466 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్)కు అందజేశారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేందుకు స్వచ్ఛంద రక్తదానం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదానం చేయడానికి కొన్ని నిమిషాల సమయం పట్టినా, అది మరొకరి జీవితాన్ని కాపాడగలదని తెలిపారు. స్వచ్ఛ భారత్, మొక్కల పెంపకం, రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యమని వివరించారు. లయన్స్ క్లబ్ వరంగల్ చార్టర్ సభ్యులు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి రక్తదానం చేయడం అత్యంత గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. నిస్వార్థంగా చేసే రక్తదానం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక విద్యలో ముందంజలో ఉండటంతో పాటు సమాజ సేవలోనూ కిట్స్ వరంగల్ తన బాధ్యతను చాటుకుంటోందని తెలిపారు. ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని అన్నారు. లయన్స్ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కిట్స్ వరంగల్ విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు. రక్తదానం చేసిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని అభినందిస్తూ సామాజిక సేవలో మరింతగా పాల్గొనాలని సూచించారు.




శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు ఆర్థిక సహకారం అందించిన హనుమకొండ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, సిబ్బందికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఐఆర్‌సీఎస్ హనుమకొండ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్‌రెడ్డి, సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు రక్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వరంగల్ కార్యదర్శి కె. విష్ణుకుమార్ గుప్తా, కోశాధికారి పాడిరే కీరితేజరెడ్డి, కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సిహెచ్. సతీష్‌చంద్ర, అదనపు ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్. భార్గవి, డీన్ విద్యార్థి వ్యవహారాలు ప్రొఫెసర్ కె. శ్రీధర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి, డిస్పెన్సరీ వైద్యురాలు డాక్టర్ సుష్మిత, ఎన్ఎస్ఎస్ క్లబ్ విద్యార్థి అధ్యక్షుడు జశ్వంత్, విద్యార్థి ప్రతినిధులు శ్రీకేతన్, రితిక చౌదరి, కృష్ణ, నీరజ్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, క్లబ్‌ల కార్యదర్శులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు, 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



## పీఎం సూర్య ఘర్‌పై మూడు రోజుల అవగాహన శిబిరం

**– అక్టోబర్ 1 నుంచి 3 వరకు ములుగు డివిజన్ కార్యాలయంలో నిర్వహణ**

**ములుగు, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ములుగులో అవగాహన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ బి. బిక్షపతి, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్ తెలిపారు. ములుగు పట్టణంలోని బండారుపల్లి రోడ్డులో ఉన్న తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ములుగు డివిజన్ కార్యాలయంలో ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటి పైకప్పులపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, విద్యుత్ బిల్లుల తగ్గింపు, విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసే నెట్ మీటరింగ్ విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. శిబిరంలో సౌర విద్యుత్ విక్రేతలు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొని ఇంటి పైకప్పులపై సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసే విధానం, బ్యాంకు రుణ సౌకర్యాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం, పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను వివరించనున్నారు. అలాగే సౌర విద్యుత్ వ్యవస్థపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించడంతో పాటు ఇప్పటికే పథకం ద్వారా లబ్ధి పొందిన వినియోగదారులతో ముఖాముఖి కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు, నివాస సంక్షేమ సంఘాలు, ఇతర సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సౌర విద్యుత్‌పై ఆసక్తి ఉన్న ప్రజలు ఈ మూడు రోజుల శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, ఆర్థిక సహాయం, సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన శిబిరం అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో ములుగు బండారుపల్లి రోడ్డులోని తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ములుగు డివిజన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.



## బానోజిపేట్‌లో టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డీఎంహెచ్ఓ

**వరంగల్, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

బానోజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, నర్సంపేట్-3లో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి పర్యవేక్షించారు. డీఐఓ, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఐ. ప్రకాష్‌తో కలిసి ఆయన టీకా కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాల శీతల నిల్వ వ్యవస్థ, టీకాల లభ్యత, రికార్డులు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. టీకా కార్యక్రమానికి సంబంధించిన అన్ని సూచికల్లో సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచాలని డీఎంహెచ్ఓ సూచించారు. టీకాల శీతల నిల్వ వ్యవస్థను నిరంతరం సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. టీకాల విషయంలో తెరిచిన సీసా విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. టీకా సీసాను తెరిచిన వెంటనే దానిపై తెరిచిన తేదీ, సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన పిల్లలందరికీ నిర్ణీత సమయంలో టీకాలు అందేలా ఆశా కార్యకర్తల డ్యూ లిస్ట్ ఆధారంగా పిల్లలను గుర్తించి టీకా కేంద్రాలకు తీసుకురావాలని ఆదేశించారు. టీకా కార్యక్రమం జరిగే కేంద్రానికి అవసరమైన అన్ని రకాల టీకాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే టీకాలకు సంబంధించిన వివరాలను ఎలక్ట్రానిక్ వ్యాక్సిన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ (ఈవిన్)లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. టీకాల పంపిణీ, వినియోగం, పిల్లలకు అందించిన టీకాల వివరాలతో పాటు సంబంధిత నివేదికలను సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన టీకా సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డా. బి. రాజా రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి చిన్నారికి నిర్ణీత టీకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, టీకా కార్యక్రమంలోని అన్ని అంశాల్లో పనితీరును మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు.. తెలంగాణ యువతకు సువర్ణావకాశం

**వరంగల్, 30 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని విదేశీ ఉపాధి కల్పన మరియు సేవా శాఖ, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు ప్రకటించింది. జర్మనీ, ఇజ్రాయెల్, ఆస్ట్రియా, ఐర్లాండ్, సౌదీ అరేబియా, మారిషస్, ఖతార్, దుబాయ్ దేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. జర్మనీలో నర్సులు, నర్సింగ్ శిక్షణ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. నర్సులకు నెలకు 2,800 యూరోలు (సుమారు రూ.3.09 లక్షలు), నర్సింగ్ శిక్షణకు 2,800 నుంచి 3,000 యూరోలు (సుమారు రూ.3.09 నుంచి రూ.3.31 లక్షలు), ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ ఉద్యోగాలకు 2,500 నుంచి 2,900 యూరోలు (సుమారు రూ.2.71 నుంచి రూ.3.15 లక్షలు) వరకు వేతనం లభించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు 22--38 సంవత్సరాలు, నర్సింగ్ శిక్షణకు 18--28 సంవత్సరాలు, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీకి 43 సంవత్సరాల లోపు వయోపరిమితి ఉన్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్స్‌గా పనిచేసేందుకు నెలకు రూ.1.99 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ వేతనంతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. 25--45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత నర్సింగ్ విద్యార్హతలు ఉన్న వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆస్ట్రియాలో నర్సులకు నెలకు 2,800 యూరోలు (సుమారు రూ.3.09 లక్షలు) వేతనం లభించనుంది. 22--38 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐర్లాండ్‌లో రిజిస్టర్డ్ నర్సులకు నెలకు 3,100 యూరోలు (సుమారు రూ.3.40 లక్షలు) వేతనం లభించనుంది. 22--45 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం అర్హత కలిగిన వారికి అవకాశం ఉంది. సౌదీ అరేబియాలో రిజిస్టర్డ్ నర్సులకు నెలకు 5,400 సౌదీ రియాళ్లు (సుమారు రూ.1.37 లక్షలు) వేతనం లభించనుంది. 22--45 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. మారిషస్‌లో రిజిస్టర్డ్ నర్సులకు జనరల్ వార్డులో నెలకు రూ.59 వేల వరకు, స్పెషలిస్ట్ నర్సులకు నెలకు రూ.71 వేల వరకు వేతనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు 22--45 సంవత్సరాల వయోపరిమితి ఉంది. ఖతార్‌లో రిజిస్టర్డ్ నర్సులకు నెలకు 5,000 ఖతారీ రియాళ్లు (సుమారు రూ.1.21 లక్షలు) వేతనం లభించనుంది. 22--45 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం ఉంది. దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఈ-బైక్ రైడర్లు తదితర ఉద్యోగాలకు కూడా అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్యాబ్ డ్రైవర్లకు నెలకు 2,500--3,500 దిర్హామ్‌లు, అంటే సుమారు రూ.64,800 నుంచి రూ.90 వేల వరకు వేతనం ఉండనుంది. 23--47 సంవత్సరాల వయస్సు గల, కనీసం పదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ-బైక్ రైడర్లకు నెలకు 2,500--6,000 దిర్హామ్‌ల వరకు వేతనం, అదనపు ఆదాయ అవకాశాలు ఉన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు 23--45 సంవత్సరాల వయస్సు, కనీసం పదో తరగతి విద్యార్హత అవసరమని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే తెలంగాణ యువత తమ విద్యార్హతలు, వయస్సు, అనుభవానికి అనుగుణంగా ఆయా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. విదేశీ ఉద్యోగాల పేరుతో అనధికార వ్యక్తులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వానికి చెందిన టామ్‌కామ్ ద్వారా అధికారిక ప్రక్రియలోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ
జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, వరంగల్ జిల్లా
పత్రిక ప్రకటన

తేదీ: 30.09.2026,
వరంగల్ జిల్లా.

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నమోదిత రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ. తెలంగాణకు చెందిన అర్హత కలిగిన నైపుణ్యం గల మరియు అర్ధనైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడమే TOMCOM ప్రధాన లక్ష్యం. TOMCOM ప్రస్తుతం వివిధ దేశాలలో మరియు రంగాలలో వివిధ ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది మరియు నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి, వరంగల్ జిల్లా గారు తెలిపారు. ఆయా దేశాల వారీగా ఉద్యోగాల పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

దేశం పేరు: జర్మనీ (Germany)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| నర్సులు (Nurses) | EUR 2800 / నెలకు ₹3,09,900 | 22-38 | B.Sc నర్సింగ్ / పోస్ట్ బేసిక్ B.Sc / GNM (తెలంగాణ నర్సులు) | B.Sc పూర్తి అభ్యర్థులు: GNM అయితే కనీసం 3 సంవత్సరాల అనుభవం |
| ఆస్బిల్డంగ్ (హెల్త్ & నర్సింగ్) (Ausbildung) | EUR 2,800-3,000 / నెలకు ₹3,09,900-₹3,31,000 | 18-28 | ఇంటర్మీడియట్ | ఫ్రెషర్స్ కూడా అర్హులు |
| ఫిజియోథెరపిస్ట్ & ఆక్యుపేషనల్ థెరపిస్ట్ | EUR 2,500-2,900 / నెలకు ₹2,71,900-₹3,15,400 | 43 లోపు | DPT / BPT / MPT / B.Sc ఆక్యుపేషనల్ థెరపీ | కనీసం 1 సంవత్సరం అనుభవం |

దేశం పేరు: ఇజ్రాయెల్ (Israel)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| హోమ్ బేస్డ్ కేర్‌గివర్స్ (Caregivers) | నెలకు ₹1,99,000+ పైగా | 25-45 | ANM / GNM / DMPHW / DMPHA / B.Sc నర్సింగ్ / పోస్ట్ B.Sc నర్సింగ్ | కనీసం 2 సంవత్సరాల అనుభవం |

దేశం పేరు: ఆస్ట్రియా (Austria)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| నర్సులు (Nurses) | EUR 2800 / నెలకు ₹3,09,900 | 22-38 | B.Sc నర్సింగ్ / GNM | B.Sc పూర్తి అభ్యర్థులు: GNM అయితే కనీసం 3 సంవత్సరాల అనుభవం |

దేశం పేరు: ఐర్లాండ్ (Ireland)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| రిజిస్టర్డ్ నర్సులు (Registered Nurses) | EUR 3100 / నెలకు ₹3,40,000 | 22-45 | B.Sc నర్సింగ్ / GNM | B.Sc కనీసం 2 సంవత్సరాలు; GNM కనీసం 2 సంవత్సరాల అనుభవం |

దేశం పేరు: సౌదీ అరేబియా (Saudi Arabia)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| రిజిస్టర్డ్ నర్సులు (Registered Nurses) | SAR 5400 / నెలకు ₹1,37,000 | 22-45 | B.Sc నర్సింగ్ | కనీసం 2 సంవత్సరాల అనుభవం |

దేశం పేరు: మారిషస్ (Mauritius)

| ఉద్యోగం / రోల్ | జీతం | వయస్సు | విద్యార్హత | అనుభవం |
|---|---|---|---|---|
| రిజిస్టర్డ్ నర్సులు (Registered Nurses) | జనరల్ వార్డ్: నెలకు ₹59,000; స్పెషాలిటీ నర్స్: నెలకు ₹71,000 | 22-45 | డిగ్రీ / నర్సింగ్‌లో డిగ్రీ | కనీసం 2 సంవత్సరాల అనుభవం |

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్‌పర్తి, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పటికీ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా, వ్యవసాయపరంగా అండగా నిలిచే కీలక సంస్థలని పేర్కొంటూ, రైతులకు రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, మల్లారెడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ కుమార్, జిల్లా, మండల, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి చుంచు రవన్న ఇకలేరు.. సేవా జ్ఞాపకాలకు ఘన నివాళి

**-తెలంగాణ ఉద్యమకారుడు, దేవన్నపేట మాజీ సర్పంచ్ మృతి.. విషాదంలో గ్రామ ప్రజలు**

**హసన్‌పర్తి/దేవన్నపేట, సెప్టెంబర్ 30, 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుడు, దేవన్నపేట గ్రామ మాజీ సర్పంచ్, ప్రజలతో ఆత్మీయ అనుబంధం కలిగిన చుంచు రవి మృతి పట్ల గ్రామ ప్రజలు, తెలంగాణ ఉద్యమ సహచరులు, అభిమానులు, బంధుమిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేవన్నపేట గ్రామానికి, ఉద్యమ సహచరులకు, అభిమానులకు తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో చుంచు రవి చురుకుగా పాల్గొని తనవంతు పాత్ర పోషించారని పలువురు గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం ఉధృతంగా సాగిన సమయంలో ప్రజలతో కలిసి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొంటూ తెలంగాణ ఆకాంక్షను బలంగా వినిపించడంలో ఆయన కృషి చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు, పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. దేవన్నపేట గ్రామ మాజీ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేశారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని పలువురు గుర్తుచేశారు. ప్రజలతో ఆత్మీయంగా మెలుగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తిగా రవన్నకు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న పలువురు ఆయన సాదాసీదా జీవనం, ఆత్మీయత, సేవాభావాన్ని స్మరించుకున్నారు. ఎవరితోనైనా ఆప్యాయంగా మాట్లాడటం, అవసరంలో ఉన్న వారికి తనవంతు సహాయం అందించడం ఆయనలోని ప్రత్యేకతలని తెలిపారు. ఆయనతో కలిసి పనిచేసిన ఉద్యమ సహచరులు, గ్రామస్తులు ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రతో పాటు దేవన్నపేట గ్రామ ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు. రవి భౌతికంగా దూరమైనప్పటికీ ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం, తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం, గ్రామం కోసం అందించిన సేవలు ఆయనను ఎప్పటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచేలా చేస్తాయని తెలిపారు. చుంచు రవి మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమా నులు, తెలంగాణ ఉద్యమ సహచరులు, గ్రామ ప్రజలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. జోహార్ రవన్నా... జోహార్ రవన్నా... తెలంగాణ కోసం మీ పోరాటం, ప్రజల కోసం మీరు చేసిన సేవలు, మీ ఆత్మీయత, మీ జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్మరణీయం అని సంతాపం వ్యక్తం చేశారు.





## వేలేరు మండలంలో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి విస్తృత తనిఖీలు

- విద్యాసంస్థలు, పీహెచ్‌సీ, భూముల రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష
- విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**వేలేరు, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేలేరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు మల్లికుదుర్ల గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ–సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా సంస్థల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన, పరిశుభ్రత, ఆహారం, వైద్య సేవలు, భూ సర్వే పురోగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా వేలేరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి నిర్ణీత సమయానికి శుభ్రం చేయించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు కూరగాయలు, నిత్యావసర సరుకులు అందుతున్నాయా అని ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు. అనంతరం డార్మెట్రీ రూమ్‌లను సందర్శించి ఒక్కో డార్మెట్రీలో ఎంతమంది విద్యార్థినులు ఉంటున్నారనే వివరాలను తెలుసుకున్నారు. దోమలు రాకుండా అన్ని డార్మెట్రీ గదులకు మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, భవిష్యత్తులో తమ సొంత గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో భూముల కొలతల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూముల రీ–సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది రైతుల భూములను రీ–సర్వే చేశారని, ఇంకా ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉందని సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే జరుగుతున్న ప్రాంతంలోని రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో భూముల రీ–సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, కచ్చితత్వంతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ–సర్వే కొనసాగుతున్నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సూచించారు. తదుపరి వేలేరు మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఆ రోజు అందించిన అల్పాహారం, భోజనం నాణ్యత, వంటకాల పరిస్థితి, ఉపాధ్యాయుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, డార్మెట్రీలు, టాయిలెట్లు, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఫ్యాన్లు ఉన్నాయా, దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆరా తీశారు. డార్మెట్రీలు, టాయిలెట్లను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలని, నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మెట్రీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కూరగాయలు, నిత్యా వసర సరుకులు తాజాగా, నాణ్యతగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అనంతరం వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర ంలోని ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి ఎంతమంది వైద్యులు, సిబ్బంది పనిచేస్తున్నారు, ఎంతమంది విధులకు హాజరయ్యారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ అటెండెన్స్‌ను పరిశీలించడంతో పాటు 'మీ ప్రమాణం' యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలపై ఆరా తీశారు. ల్యాబొరేటరీని పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో అందించే సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రత, నాణ్యమైన ఆహారం, మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. భూముల రీ–సర్వేను వేగవంతం చేసి పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ కోమీ, జీసీడీవో సునీత, ఎంపీడీవో కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, ఎంఈఓ చంద్రమౌళి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మేఘన, గురుకుల వైస్ ప్రిన్సిపాల్ సజన, గ్రామ సర్పంచ్ యాదగిరి, సర్వేయర్లు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

### 900 మంది విద్యార్థులున్న ప్రభుత్వ వృత్తి విద్యా

# కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం: ఉప్పుల శివ

**హన్మకొండ, 30 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**




హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అశోక జంక్షన్‌లో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వృత్తి విద్యా కళాశాలల్లో అత్యధిక ప్రవేశాలు నమోదైన కళాశాలగా హనుమకొండ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలకు గుర్తింపు ఉందన్నారు. ప్రస్తుతం కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ వారికి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడం బాధాకరమన్నారు.

2023లోనే కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు కనీసం ఒక్క ఇటుక కూడా వేయకపోవడం దారుణమని ఉప్పుల శివ విమర్శించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరుగుదొడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడు లేకపోవడంతో ఇంగ్లీష్ పాఠాలు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. కొన్ని వృత్తి విద్యా కోర్సులకు సరిపడా అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే కొన్ని కోర్సులు మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి పలుమార్లు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉప్పుల శివ అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కళాశాలలో మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు తాగునీరు, బెంచీలు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

విద్యార్థులకు అవసరమైన అధ్యాపకులను నియమించి విద్యాబోధన సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఉప్పుల శివ హెచ్చరించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఏ జిల్లా నాయకులు చందన, శ్వేత, కమల్, వెంకటేశ్, గోవర్ధన్, సంపత్, రాజు కుమార్, కౌశిక్, జాషువా, రక్షిత్‌తో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. హంస రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్ 30 (జై భీమ్ న్యూస్)**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. హంస రెడ్డి డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్. హంస రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, అవినీతి ఆరోపణలతో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విశ్వసించి ప్రజలు అధికారాన్ని అప్పగించినప్పటికీ, వాటి అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఆహారం, నీరు, గూడు వంటి మౌలిక అవసరాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన వర్గాలకు నెలకు రూ.4 వేల పింఛన్ అందించాలన్నారు. మహిళలకు నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, 60 గజాల ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రైవేట్ విద్య, వైద్య రంగాల్లో జరుగుతున్న దోపిడీని నియంత్రించాలని, ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, ఉద్యోగం లేదా ఉపాధి లభించే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాలోతు రాజేష్ నాయక్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, నూతనకంటి బాబు, శిరీష, అరుణ లక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కరాటే పోటీల్లో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి సత్తా

- ఒక స్వర్ణ పతకం, ఒక రజత పతకం సాధించిన గజ్జల లక్ష్మీసిద్ధార్థ

**ముంబై, సెప్టెంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ప్రియదర్శిని క్రీడా సముదాయం, ములుండ్ వెస్ట్‌లో సెప్టెంబర్ 27న 37వ ఆల్ ఇండియా – అంతర్జాతీయ ప్రపంచ క్రీడా సమాఖ్య కరాటే సంస్థ (డబ్ల్యూఎఫ్‌ఎస్‌కేఓ) కరాటే ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో భారత్‌తో పాటు కెన్యా, శ్రీలంక, నేపాల్ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి గజ్జల లక్ష్మీసిద్ధార్థ అండర్--12 విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. కటా విభాగంలో స్వర్ణ పతకం, పోరాట విభాగం (కుమిటే)లో రజత పతకం సాధించి సత్తా చాటాడు. లక్ష్మీసిద్ధార్థకు డబ్ల్యూఎఫ్ ఎస్‌కేఓ తెలంగాణ అధ్యక్షుడు వురుగొండ చంద్రశేఖర్ (7వ డాన్), తెలంగాణ కార్యదర్శి సోమ శ్రీధర్ (6వ డాన్), గార సునీల్ (5వ డాన్) మార్గదర్శకత్వం అందించారు. అలాగే కరాటే మాస్టర్ మోహన్ కృష్ణ (బ్లాక్ బెల్ట్, 2వ డాన్) ప్రత్యేక శిక్షణ అందించారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ, రజత పతకాలు సాధించిన గజ్జల లక్ష్మీసిద్ధార్థను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందించారు. చిన్న వయస్సులోనే అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారుడి క్రమశిక్షణ, నిరంతర సాధన, కృషి, పట్టుదలతో పాటు కోచ్‌ల శిక్షణ, మార్గదర్శకత్వం ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### నాచారం టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్‌వీ నర్సింహారెడ్డి

# దశదినకర్మకు హాజరైన డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నాచారం ప్రాంతానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్‌వీ నర్సింహారెడ్డి దశదినకర్మ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ హాజరై ఎల్‌వీ నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎల్‌వీ నర్సింహారెడ్డి కుమారుడు విజయ్ భాస్కర్ రెడ్డి, అల్లుడు అరవింద్ రెడ్డి, కుమార్తె వైశాలి, కోడలు మోనికాతో పాటు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హాజరైన వారిని ఆహ్వానించి, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్‌వీ నర్సింహారెడ్డితో తనకు ఉన్న పరిచయాన్ని ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ గుర్తుచేసుకున్నారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు తుంగ తిరుపతి తదితరులు పాల్గొని ఎల్‌వీ నర్సింహారెడ్డికి నివాళులు అర్పించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
గురువారం 01- 09- 2026
www.jaibheemtv.com


# పల్లె నుంచి ప్రపంచ వేదికకు..

**- తిరుమలయపల్లి బిడ్డ అనిల్ కుమార్ అరుదైన ఘనత**
**- అంతర్జాతీయ పరిశోధనా సదస్సులో యువ పరిశోధకుడిగా గుర్తింపు..**
**కుటుంబం, గ్రామస్తుల హర్షం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (జై భీమ్ న్యూస్)**

ఒక చిన్న పల్లెలో ప్రారంభమైన యువ పరిశోధకుడి ప్రయాణం నేడు అంతర్జాతీయ పరిశోధనా వేదికకు చేరుకుంది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామానికి చెందిన వశపాక అనిల్ కుమార్ తన పరిశోధనా ప్రతిభతో అంతర్జాతీయ స్థాయి సదస్సులో తన పరిశోధనను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని సాధించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుమారస్వామి (మాజీ సర్పంచ్) కుమా రుడైన అనిల్ కుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రుల జన్యు పరిశోధనా ప్రయోగశాలలో పరిశోధనలు కొనసాగిస్తున్నారు. అదే సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పరిశోధకుడిగా ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారు. అనిల్ కుమార్ క్యాన్సర్‌పై, ముఖ్యంగా పెద్దప్రేగు మరియు మలాశయ క్యాన్సర్‌పై ఆధునిక జన్యు పరిశోధనా పద్ధతులను ఉపయోగిస్తూ పరిశోధనలు చేస్తున్నారు. ఆయన రూపొందించిన పరిశోధనకు ప్రపంచ జీర్ణవ్యవస్థ వైద్య సదస్సు--2026లో యువ పరిశోధకుల పురస్కార ప్రదర్శనకు ఎంపిక లభించింది. న్యూఢిల్లీలోని యశోభూమిలో జరుగుతు న్న ఈ అంతరా జతీయ సదస్సుకు వివిధ దేశా లకు చెందిన వైద్యులు, శాస్త్రవేత్తలు, పరిశో ధకులు హాజరవుతున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై అనిల్ కుమార్ తన పరిశోధనను అంతర్జాతీయ పరిశోధకుల సమక్షంలో ప్రదర్శించనున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ఉన్నత విద్యను అభ్యసిస్తూ పరిశోధనా రంగంలో ముందుకు సాగి అంతరా జతీయ వేదికపై తన ప్రతిభను చాటుకోవడం తిరుమలయపల్లి గ్రామానికి గర్వకారణంగా మారింది. పట్టుదల, కృషి, విద్యపై ఆసక్తి ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువత కూడా ప్రపంచ స్థాయి వేదికలను చేరుకోవచ్చని అనిల్ కుమార్ ప్రస్థానం చాటుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు.

**ప్రత్యేకంగా అభినందించిన డాక్టర్ బరిగెల శివ**

అనిల్ కుమార్ సాధించిన ఈ అరుదైన ఘనతపై డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ పరిశోధనా వేదిక వరకు అనిల్ కుమార్ సాగించిన ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పరిశోధనా రంగంలో యువత మరింత ముందుకు రావాలని, సమాజానికి ఉపయోగపడే పరిశోదనలపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు. అనిల్ కుమార్ భవిష్యత్తులో పరిశోధనా రంగంలో మరిన్ని విజయాలు సాధించి, తన కుటుంబంతో పాటు తిరుమలయపల్లి గ్రామానికి, వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని డాక్టర్ బరిగెల శివ అభినందనలు తెలిపారు. అనిల్






కుమార్ అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పల్లె నుంచి ప్రారంభమైన అనిల్ కుమార్ ప్రయాణం అంతర్జాతీయ పరిశోధనా వేదిక వరకు చేరుకోవడం తమకు ఎంతో గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. తిరుమలయపల్లి నుంచి అంతర్జాతీయ పరిశోధనా వేదిక వరకు సాగిన అనిల్ కుమార్ ప్రస్థానం.. గ్రామీణ యువతలో పరిశోధనా స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోంది.

# ఇఫ్లూలో మతకల్లోలం..

మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించిన విద్యార్థి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వేలాది మంది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీయడం కోసం జరుగుతున్న కుట్రల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎలాగూ ఏ విధమైన చర్యలు తీసుకో లేదని స్పష్టంగా తేలిపోతున్న సందర్భంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ముందుకు వచ్చి విశ్వవిద్యాలయ హక్కులను విద్యార్థుల మనోభావాలను ప్రపంచ దేశాల విద్యార్థులకు రక్షణగా నిలవాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు.**

ప్రపంచ స్థాయి మేధావులకు నిలయంగా మారిన హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ సమా వేశం నిర్వహించడం విద్యార్థుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీసిం దని దానికి నిదర్శనంగా వందలాది మంది విద్యార్థులు మధ్య రాత్రి వరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వ హించడం సమావేశం నిర్వహించిన అధికారులు సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. సమావేశ నిర్వ హిస్తున్న అధికారుల పిల్లలేమో బయట దేశాల్లో చదువు కుంటూ విద్యనభ్యసి స్తుండగా లక్షల రూపాయల జీతం తీసుకుంటున్న ఆచార్య అధ్యాపకులు విశ్వవిద్యాలయంలోని యువతను చెడగొడుతు న్నారని ఇలాంటి దిక్కుమాలిన సమా వేశాల పేరు మీద ఇతర దేశాల నుండి వస్తున్న విద్యార్థులను హీనంగాను అవమానంగాను చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనోభావాలు పూర్తిగా దెబ్బతిని ప్రపంచ దేశాలలో చిన్న చూపు చూడబడే ఆస్కారం ఉందని వేలాది మంది విద్యార్థులు ఇక్కడ జరుగుతున్న దుర్మార్గాలను ఆయా దేశాల్లో సమాచారం చేరవేసే ఆస్కారం ఉన్నందున ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్న వ్యక్తులను శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏ పరిస్థితుల్లోనైనా విద్యార్థుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టకూడదని హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల హక్కులను విశ్వవిద్యాలయాన్ని కాపాడుకోవడం కోసం లక్షలాది మంది విద్యార్థులు స్పందించాలని పిలుపునిచ్చారు.

# అధికారి లోపం అంతు చిక్కని నష్టం.

**-పని నిర్వాహణలో ఫలితం ఎక్కడ.**
**-హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయంలో ఆరోపణల కలకలం..**
**-ప్రజల గోడు వినేదెవరు?.**
**- వసూళ్ల ఆరోపణలు.. సమయపాలనపై ఫిర్యాదులు.. ప్రైవేట్ సిబ్బంది జోక్యంపై ప్రశ్నలు.**
**- లాగిన్‌లోని ఫైళ్లు ఎక్కడ? ఎలా రిజెక్ట్ అయ్యాయి? సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్.**
**- ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ? జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి.**
**-వసూళ్ల దందాకు వంత పాట ఇంకెంతకాలం.**
**-సమయపాలన అస్సలు పాటించని ఎమ్మార్వో..**
**-ప్రైవేట్ సిబ్బంది హవతో ఎమ్మార్వో ప్రధాన లాగిన్ కార్యక్రమాలు.**
**-హసన్పర్తి ఎమ్మార్వో పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ.**
**-పేదలను రైతులను వేధించడమే ఎమ్మార్వో హక్కు.**
**-సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న ప్రజలు.**
**-ఎమ్మార్గో సమయపాలన లోపంతో విసిగిపోతున్న రైతులు ప్రజలు రైతులు ప్రజలు.**
**-పై అధికారుల ఉన్నతమైన భావాలను చెడగొడుతున్న ఎమ్మార్వో.**
**-ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న స్పందించని ప్రజాప్రతినిధులు.**
**-ఎమ్మార్వో లాగిన్ లోనికి వచ్చిన అప్లికేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాల్సిందే.**
**-హసన్పర్తి మండల ప్రజల రక్షణ కోసం జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజల విజ్ఞప్తి.**
**-ఎమ్మార్వో కార్యాలయంలో రహస్యంగా పైసల దందా నడుపుతున్న వ్యక్తులను పసిగట్టి శిక్షించాలి.**
**-ఫైళ్ళ సెటిల్మెంటులో బ్రోకర్ల దందాపై కఠినంగా వ్యవహరించాలి.**
**-ఎమ్మార్వో తీరు పట్ల పూర్తిగా నిరుత్సాహంలో ఉన్న ప్రజలు.**
**-ఎమ్మార్వో పూజారి కిరణ్ కుమార్ వేధింపులతో ప్రజలను బ్రతికిస్తారా ప్రాణాలు పోయేలా చేస్తారా......**






**హసన్‌పర్తి, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల తహసీల్దార్ కార్యాలయ పనితీరుపై ప్రజలు, రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్న ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, సమయపాలనపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు వాపోతున్నారు. భూ సమస్యలు, ధ్రువపత్రాలు, రెవెన్యూ దరఖాస్తులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాన్ని ఆశ్రయించే పేదలు, రైతులు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు. మరోవైపు ఎమ్మార్వో కార్యాలయంలో ప్రైవేట్ సిబ్బంది జోక్యం ఎక్కువగా ఉందన్న ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మార్వో ప్రధాన లాగిన్‌కు సంబంధించిన దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వంటి అధికారిక ప్రక్రియల్లో ప్రైవేట్ వ్యక్తుల పాత్ర ఏమిటనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన కీలకమైన లాగిన్ వ్యవహారాల్లో అనధికార వ్యక్తుల ప్రమేయం ఉందా? ఉంటే వారి పాత్ర ఏమిటి? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయంలో ఫైళ్ల పరిష్కారం, వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయంలో రహస్యంగా డబ్బుల వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు నిజమా, కాదా అన్నది అధికారిక విచారణలో తేల్చాలని, ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఫైళ్ల సెటిల్‌మెంట్‌లో మధ్యవర్తులు, బ్రోకర్లు జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. దరఖాస్తు స్వీకరణ నుంచి ఫైల్ పరిష్కారం వరకు ప్రతి దశలో ఎవరు పరిశీలించారు, ఎవరు సిఫారసు చేశారు, ఏ అధికారి నిర్ణయం తీసుకున్నారు అనే వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫైళ్ల పరిష్కారంలో పూర్తి పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "ఎమ్మార్వో లాగిన్‌లోకి వచ్చిన ఫైళ్లు ఎక్కడికి వెళ్లాయి? కొన్ని దరఖాస్తులు ఎలా రిజెక్ట్ అయ్యాయి?" అంటూ పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లాగిన్‌లోకి వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఎన్ని తిరస్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఏ దరఖాస్తు ఎంతకాలంగా పెండింగ్‌లో ఉంది, ఏ కారణంతో తిరస్కరించారు, ఏ నిబంధనల ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు అనే వివరాలను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తుల డిజిటల్ లాగ్‌లు, ఫైల్ నోట్‌లు, సంబంధిత ఆదేశాలు, పెండింగ్ వివరాలు, డిస్పోజల్ రికార్డులను నిబంధనల ప్రకారం ఆడిట్ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా వివాదాస్పద భూ వ్యవహారాలు, పట్టా సంబంధిత అంశాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన దరఖాస్తులపై ప్రత్యేక పరిశీలన చేయాలని కోరుతున్నారు.

ఇదిలా ఉండగా హసన్‌పర్తి మండల పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, భూ రికార్డులు, అనుమతులు, వివాదాస్పద లావాదేవీలపై సర్వే నంబర్ల వారీగా సమగ్ర పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే పేదలు, రైతులు అధికారుల అందుబాటు లేకపోవడం, ఫైళ్ల పరిష్కారంలో జాప్యం వంటి కారణాలతో ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట సమయాల్లో ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించాలని కోరుతున్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయంలోనే ప్రజలు నిరాశకు గురయ్యే పరిస్థితి ఉండకూడదని అంటున్నారు. ఎమ్మార్వో పూజారి కిరణ్‌కుమార్ వ్యవహారశైలిపై కూడా కొందరు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలతో వ్యవహరించే తీరు, సమస్యల పరిష్కారంలో జాప్యం వంటి అంశాలపై ఫిర్యాదులు ఉంటే వాటిని ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. అయితే ఆయనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలు వాస్తవమా, కాదా అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది. సంబంధిత అధికారుల నుంచి వాస్తవాలను తెలుసుకుని నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సేవలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన కార్యాలయంపై వరుసగా ఆరోపణలు రావడం ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అపనమ్మకానికి దారితీయకుండా ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. హసన్‌పర్తి మండల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మార్వో కార్యాలయ పనితీరు, సమయపాలన, ప్రైవేట్ సిబ్బంది జోక్యం, ఫైళ్ల పరిష్కారం, మధ్యవర్తుల వ్యవహారం, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మార్వో లాగిన్‌లోని దరఖాస్తులు, ఫైల్ నోట్‌లు, డిజిటల్ లాగ్‌లు, పెండింగ్ ఫైళ్లు, పరిష్కరించిన ఫైళ్లు, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే సంబంధిత వాస్తవాలను కూడా ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని కోరుతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన రెవెన్యూ కార్యాలయంలో పారదర్శకత, సమయపాలన, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. పేదలు, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. కార్యాలయంపై వస్తున్న ఆరోపణలన్నింటిపై జిల్లా స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలను ప్రజల ముందుంచాలి అని హసన్‌పర్తి మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.